క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని అవుట్‌డోర్ సబ్‌స్టేషన్ పరిధిలో గల నాల్గవ ఫీడర్‌పై అత్యవసర పనులు చేపడుతున్నందున బుధవారం ఉదయం 10 గంటల నుంచి 12వరకు శ్రీరంగాపురంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ విద్యుత్ శాఖ ఏఈ బాణోతు నరసింహా నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

నడిగూడెం : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున నడిగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం, గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కె.సైదయ్య మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

నడిగూడెం : మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని కోదాడ ఏడీఏ ప్రశాంతి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ఎరువుల డీలర్ల మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. యూరియాను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి రాయపు దేవప్రసాద్, విస్తరణాధికారులు పిచ్చయ్య, ఉప్పయ్య, రేణుక, డీలర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

మఠంపల్లి : మండలంలోని కిందితండాకు చెందిన కుర్రి శ్రీనివాస్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మంగళవారం సీపీఎం మండల నాయకులు పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల సీనియర్ నాయకుడు శాగంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, నాయకులు ఎం.లక్ష్మణ్, ఎం.దుర్గ, నవీన్, గురువయ్య, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు జయమ్మ, సుధారాణి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయించుకోవాలి

నేరేడుచర్ల : ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో వివరాలు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జావేద్ అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల, చిల్లేపల్లి గ్రామాల్లోని రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుకు వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

10న సీపీఎం మండల స్థాయి శిక్షణ తరగతులు

నేరేడుచర్ల : మండల కేంద్రంలో ఈనెల 10వ తేదీన సీపీఎం నేరేడుచర్ల మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను తెలిపారు. మంగళవారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో గల సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9వ తేదీన నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు మర్రి నాగేశ్వర్‌రావు, అల్వాల శ్రీధర్, మామిడి నాగ సైదులు, కట్ట మధుబాబు, బుడిగ ధనుంజయ, సోమయ్య, చిన శ్రీనువాసు, విలోచనరాణి, రాములమ్మ, సైదులు, దేవయ్య తదితరులు ఉన్నారు.

సాగు నీరు విడుదల చేయాలి

హుజూర్‌నగర్ : సాగర్ ఎడమ కాలువ ద్వారా ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు సాగునీరు విడుదల చేయాలని డిస్ట్రిబ్యూటర్ కమిటీ (డీసీ) మాజీ చైర్మన్ వి సైదిరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అమరవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కె.వీరనాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, శంబిరెడ్డి, సైదిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం చేయాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న తహసీల్దార్ సరిత

నడిగూడెం : మండల కేంద్రంలో వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ గోపయ్య మంగళవారం చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీని తహసీల్దార్ వి.సరిత ప్రారంభించారు. రసాయన వ్యవసాయం వద్దు.. ప్రకృతి వ్యవసాయం ముద్దు అనే నినాదంతో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, రైతులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకంతో భూసారం తగ్గుతుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. వ్యవసాయ భూమి లేనివారు ఇళ్లల్లో పెరటి తోటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుత్తా కరుణ, సామాజిక కార్యకర్త దున్నా రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : ప్రమీల టవర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎర్నేని బాబు, కాంగ్రెస్ నాయకులు



హుజూర్‌నగర్ : వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మోతె : సిరికొండలో..



మునగాలలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ప్రజల హృదయాల్లో వైఎస్సార్

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్డులో గోపిరెడ్డినగర్, ప్రమీల టవర్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ.. వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార సీతయ్య, కందుల కోటేశ్వరరావు, సీహెచ్.శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, డేగ శ్రీధర్, గంధం యాదగిరి, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, తిపిరిశెట్టి రాజు, పెండెం వెంకటేశ్వర్లు, బాగ్దాద్, అలీ, తదితరులు ఉన్నారు.

ఎర్నేని బాబు ఆధ్వర్యంలో..

పట్టణ పరిధిలోని ప్రమీల టవర్ వద్ద కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. రావెళ్ల కృష్ణారావు, చామర్తి బ్రహ్మం, నెమ్మాది ప్రకాష్, దేవమణి, మైలారిశెట్టి భాస్కర్, పాండు,అభిమానులు ఉన్నారు.

గణపవరంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

మండలంలోని గణపవరంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్ల సీతరాంరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. జాబిశెట్టి ప్రసాద్, బండి చిన్న కోటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, జాబిశెట్టి సత్యనారాయణ, ముడియాల నాగిరెడ్డి,సత్యం తదితరులు ఉన్నారు.

కొమరబండలో..

పట్టణ పరిధిలోని కొమరబండలో మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ముత్తయ్య, ప్రసాద్, నరేష్, నాగుల్‌మీరా, ప్రశాంత్, యల్లయ్య ఉన్నారు.

ప్రజల హృదయాల్లో నిలిచిన వైఎస్సార్ సేవలు

హుజూర్‌నగర్ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్‌వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం ఉంటాయని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా భవన్‌లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దొంతగాని శ్రీనివాస్, కోడి ఉపేందర్, కోలపూడి యోహాన్, లచ్చుమల్ల నాగేశ్వరరావు, అజీత్ పాషా, ముషం సత్యనారాయణ, సమ్మెట సుబ్బరాజు, మేళ్ల చెరువు ముక్కంటి, పాశం రామరాజు, గంజి శివ, గొట్టిముక్కల రాములు, తేజావత్ రాజా, ఐల వెంకన్న, తేజావత్ సైదులు, తేజావత్ రవి, చిట్యాల అమర్‌నాథ్ రెడ్డి, జక్కుల వీరయ్య, దేవరం అనిత, కంకణాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మునగాల మండలంలో..

మునగాల : మండలంలోని కలకోవ, తాడువాయి గ్రామాలో మంగళవారంల్ల వైఎస్సార్ 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాడువాయిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి.. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు వట్యావుల సైదులు, మాతంగి బసవయ్య, వేనేపల్లి వీరబాబు, జిల్లేపల్లి శ్రీనివాస్, మాలోతు మహేష్ పాల్గొన్నారు.

మునగాలలో..

మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, భీంపంగు శంకర్, చింతకాయల ఉపేందర్, సిరికొండ చందు, కాసర్ల వెంకట్, గంధం సైదులు, గుండు నగేష్, మండవ శ్రీనివాస్, శెట్టి గిరి, రషీద్, గిరి, కిశోర్ పాల్గొన్నారు.

ముకుందాపురంలో..

మునగాల : మండలంలోని ముకుందాపురంలో మంగళవారం దివంగత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్‌రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తాళ్లపాక బ్రహ్మం, పందిరి వెంకటరెడ్డి, నర్రా నవీన్‌రెడ్డి, పనస నాగేశ్వరరావు, దాసరాజు వీరయ్య, సబ్బు వెంకటేశ్వర్లు, ఎస్‌కె.మదార్, రెణబోతు సైదిరెడ్డి, రాంపంగు సైదులు, దేశిని శ్రీను, నర్రా సుధాకర్, నూకమళ్ల బాబు, సైదులు, నరసయ్య, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను మంగళవారం మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దున్నా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, వేల్పుల సోమయ్య, పల్లపు గోపాల్, పల్లపు శ్రీనివాస్, దున్నా లింగయ్య, కాసాని శివకృష్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

బేతవోలులో..

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో మంగళవారం దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ బ్యాంకు, పోలేనిగూడెం రోడ్డు, రథశాల సెంటర్‌లో గల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెమిడాల ఆనందరావు, వనపర్తి రామారావు, అంజిరెడ్డి, ఎగ్గడి రామారావు, బత్తిని చంద్రంగౌడ్, అంజిబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా వైఎస్సార్ చేపట్టిన ప్రాజెక్టులు, పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు గాదె జయభారత్‌రెడ్డి, కర్నె వెంకన్న, తిరుమలరెడ్డి, పెదబాలశౌరెడ్డి, ఇన్నారెడ్డి, బాలరెడ్డి, నరసయ్య, చంద్రయ్య, గోపయ్య, మహేష్, ఆంతోనిమేరి, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు మరవలేనివి

అనంతగిరి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, పాకనాటి రాఘవరెడ్డి, కృష్ణనాయక్, వేనేపల్లి వెంకటేశ్వరరావు, కత్రం జ్ఞానేందర్‌రెడ్డి, హనుమంతు వెంకటేశ్వరరావు, కత్రం నాగేందర్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

మోతెలో..

మోతె : మండల కేంద్రంతో పాటు సిరికొండ గ్రామాల్లో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుప్పరాజు సతీష్‌బాబు, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, నందిగామ కృష్ణారెడ్డి, బొర్ర మధుసూదన్, బొక్క రామచంద్రారెడ్డి, పగడాల వెంకటరెడ్డి, పగడాల గిరిధర్‌రెడ్డి, బొక్క ఉపేందర్‌రెడ్డి, సామ వెంకటరెడ్డి, సిద్దుల శ్రీను, నిమ్మగోటి లింగయ్య, నరేష్‌రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ అభిమానులు



అనంతగిరిలో..



మునగాల : తాడువాయిలో..



నడిగూడెంలో..



కోదాడరూరల్ : కొమరబండలో..



మఠంపల్లిలో..



మునగాల : ముకుందాపురంలో..



చిలుకూరు : బేతవోలులో..

జూదరులపై కేసు నమోదు

మునగాల : పేకాట ఆడుతూ పట్టుబడిన వ్యక్తులపై మునగాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాలు.. మండలంలోని ఆకుపాములలో విలాసకవి రామరాజు నివాసంలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దాడి చేయగా పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పట్టుబడ్డారు. వారి నుంచి రూ.36,500 నగదుతో పాటు నాలుగు బైక్‌లు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన విలాసకవి రామరాజు, వీరభద్రరావు, తిప్పినేని వెంకట సుబ్బారావు, పోటు శేషగిరిరావు, పానుగోటి కోటయ్య, దీవెన వెంకటరామరాజు, బిలుద వెంకటరమణరావు, గజ్జి సోమేశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ హైఓల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం

కోదాడ : విద్యుత్ హైఓల్టేజీతో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో మంగళవారం సాయంత్రం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు వీచడంతో పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో రెండు విద్యుత్ తీగలు కలవడంతో హైఓల్టేజీ సరఫరా జరిగి అల్లం ధామస్‌రెడ్డి ఇంట్లో ఏసీ, టీవీ, ఫ్రిజ్‌తో పాటు ఇంట్లో వైరింగ్ కాలిపోయింది. మంటలు అంటుకోవడంతో అగ్నిమాపకశాఖ సిబ్బంది వచ్చి ఆర్పివేశారు. సుమారు ఐదు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. ఇదే ప్రాంతంలో మరో నాలుగైదు ఇళ్లలో కూడా హై ఓల్టేజీతో నష్టం జరిగినట్లు సమాచారం.

టై, బెల్టులు పంపిణీ

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం గ్రామానికి చెందిన ఉద్దండు నారాయణ రూ.35 వేల విలువ గల బూట్లు, టై, బెల్టులు, ఐడీ కార్డులను ఎంఈఓ గురవయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదయ్య, పాఠశాల చైర్మన్ సాగరిక, గ్రామ పెద్దలు రామిశెట్టి కోటయ్య, రెమిడాల రాజు, కాంపాటి వెంకటయ్య, నాగల పాషా, జానీపాషా, జావిద్, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని దాచారంలోని అన్నపురెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అన్నపురెడ్డి వీరారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి రూ.20 వేల విలువ గల బూట్లు, టై, బెల్టులను అందజేశారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.బాలు, ఉపాధ్యాయులు రేణుక, సురేందర్, కృష్ణవేణి, గోవిందరాజు, ఉమాపతిరెడ్డి, స్రవంతి, పద్మజ తదితరులు ఉన్నారు.

దరఖాస్తులపై రెండు రోజుల్లో విచారణ పూర్తి

● కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ

చిలుకూరు : కోదాడ డివిజన్‌లో నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులపై చేస్తున్న విచారణ మరో రెండు రోజుల్లో పూర్తవుతుందని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో నూతన రేషన్‌కార్డుల దరఖాస్తులపై విచారణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ డివిజన్ పరిధిలో నూతన రేషన్‌కార్డుల కోసం 30, 500 దరఖాస్తులు రాగా వాటిలో 2100 దరఖాస్తులు వివిధ కారణాల దృష్ట్యా తిరస్కరించినట్లు తెలిపారు. మరో 1200 దరఖాస్తులపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 7 వేల దరఖాస్తులపై కూడా విచారణ చేస్తున్నామని, సంబంధిత రైతులకు నోటీసులు ఇస్తున్నామని తెలిపారు. వచ్చే నెల 15వ తేదీలోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ, సీనియర్ అసిస్టెంట్ పుష్ప, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతరామచందర్‌రావు, శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

కోదాడ : కోదాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిపై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేస్తున్న అతస్య ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే తగిన బుద్ధి చెపుతామని పలువురు కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినా ఆయనప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు వంగవేటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, చింతలపాటి శ్రీనివాస్, పాండురంగారావు, కందుల కోటేశ్వరరావు, డేగ శ్రీధర్, కత్రం నాగేందర్‌రెడ్డి, కాంపాటి శ్రీనివాస్, గంధం పాండు, కొణతం శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, సత్యనారాయణ, సైదానాయక్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ దంపతులను విమర్శించడం తగదు

మునగాల : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విమర్శించడం తగదని కాంగ్రెస్ పార్టీ మునగాల మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

అనంతగిరి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఉత్తమ్ దంపతులపై ఇటీవల ఓ సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో బుర్ర పుల్లారెడ్డి, బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, పాకనాటి రాఘవరెడ్డి, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, వేనేపల్లి వెంకటేశ్వరరావు, కృష్ణానాయక్, హనుమంతు వెంకటేశ్వరరావు, మట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మట్టపల్లి రామకోటయ్య, సింగారెడ్డి కిరణ్‌రెడ్డి, కత్రం జ్ఞానేందర్‌రెడ్డి, బాబురావు, సత్యానందం, చింతకుంట్ల సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఏఎంసీ చైర్‌పర్సన్ డి.రాధిక అరుణ్ కుమార్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భిక్షం, సైదులు, వెంకన్న, మట్టపల్లి, నాగరాజు, నాగేశ్వరరావు, నవీన్, నాగరాజు, వెంకటరత్నం, వీరాంజినేయులు, యరగాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం నేరేడుచర్ల మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మీనర్సింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ శ్రీను, దండ సంజీవరెడ్డి, చిల్లేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొండా వెంకన్న, రామయ్య, ఏడుకొండలు ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

చిలకూరు : దేశవ్యాప్తంగా నేడు నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు కోరారు. మంగళవారం చిలుకూరు మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామిశెట్టి కోటయ్య, షేక్ జానిపాషా, వీరారెడ్డి, మౌలానా, నంద్యాల నర్సిరెడ్డి, హుస్సేన్, యాకమ్మ, సుగుణ, ఆదిమ్మ, జానీభేగం, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీత్లాభవాని పండుగ



నడిగూడెం : నైవేద్యం తీసుకొని వెళ్తున్న గిరిజనులు

మఠంపల్లి : మండలంలోని కిందితండా, మంచ్యాతండా, కొత్తదొనబండతండా, కాల్వపల్లి తండాలలో గిరిజనుల ఆరాధ్య దైవం సీత్లాభవాని పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీత్లాభవాని అమ్మవారికి మహిళలు నైవేద్యం సమర్పించారు. గిరిజనులు మేకపోతులు, గొర్రెపొట్టేలులను అమ్మవారికి బలిచ్చి ఆలయం ఎదుట పారుతున్న రుధిర దారలపై పాడి పశువులను పరుగులు పెట్టించి సందడి చేశారు. కార్యక్రమాల్లో ఉమ్మడి చెన్నాయిపాలెం, కిందితండా మాజీ సర్పంచ్‌లు భూక్యా నాగునాయక్, భరత్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ విజయనాగునాయక్, మంచ్యాతండా మాజీ ఎంపీటీసీ భూక్యా భక్షానాయక్, మాలోతు బాబునాయక్, బాలునాయక్, కొత్తదొనబండతండా మాజీ సర్పంచ్ బాలా విజయానాయక్, పూజారి చంద్రునాయక్, గిరిజనులు పాల్గొన్నారు.

ఎకలాస్‌ఖాన్‌పేట తండాలో..

నడిగూడెం : మండలంలోని ఎకలాస్‌ఖాన్‌పేట తండాలో మంగళవారం సీత్లా భవానీ పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీత్లా భవానికి పూజలు చేశారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామపెద్దలు భద్రునాయక్, లాలూనాయక్, అమ్రునాయక్, రవి, మల్సూర్, బోడియా, పుణ్య, వెంకన్న, రాము నాయక్ పాల్గొన్నారు.

గారకుంట తండాలో..

గరిడేపల్లి : మండలంలోని గారకుంట తండాలో సీత్లాభవాని పండుగను గిరిజనులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సీత్లా భవానికి ప్రత్యేక పూజలు చేశారు. గుగులోతు వెంకట్రామనాయక్, బాణోతు సైదానాయక్, రమేష్, నరేందర్, సందీప్, జయరాం, రామకోటి, జలందర్, సుక్కో, బాలకృష్ణ, నాగేశ్వరరావు, జయప్రతాప్‌పాల్గొన్నారు.



మఠంపల్లి : కిందితండాలో బోనాలతో సీత్లాభవాని ఆలయానికి వెళ్తున్న మహిళలు



గరిడేపల్లి : గారకుంటతండాలో వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

గంజాయి సేవిస్తే కఠిన చర్యలు

మునగాల : గంజాయి సేవించిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం మునగాల పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. యువత గంజాయి సేవించి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. నేరాల నియంత్రణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు అవగాహన

నడిగూడెం : రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతు వేదికల్లో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అధిక సాంద్రత పత్తి సాగుపై వీడియో కాన్ఫరెన్స్‌లో అవగాహన కల్పించారు. పత్తి సాగులో మెళకువలను వివరించారు. సిరిపురం రైతు వేదికలో ఏఈఓ రేణుక, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

నడిగూడెం : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం సేవాలాల్ రైతుసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లావూరి బాలాజీనాయక్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామలక్ష్మి, సీసీ సాంబయ్య, వీవోకేలు, సంఘ బంధం అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వి.సరిత కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంఈఓ బి.ఉపేందర్‌రావు, హెచ్‌ఎం గుత్తా కరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.